
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



ఖమ్మం
KHAMMAM

మంగళవారం, 5 నవంబరు 2024

నేడు నాగుల చవితి

ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు

నాగుల చవితి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబయ్యాయి. నాగుల చవితి రోజున పుట్టల్లో పాలు పోయటంతో పాటు మొక్కులు చెల్లించుకుంటారు. పుట్టలో పాలు పోస్తే నాగ దోషాలు తొలగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లోని పుట్టలవద్ద భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



భద్రాచలంలో నదీహారతి ఇస్తున్న దృశ్యం

భద్రాద్రికి కార్తీక శోభ

- తొలి సోమవారం సందర్భంగా విశేష పూజలు
- గోదావరిలో భక్తుల పుణ్య స్నానాలు
- శివాలయాల్లో పంచామృతాభిషేకాలు, భస్మాభిషేకం
- గోదావరికి ప్రత్యేక హారతి సమర్పణ
- ఇరు జిల్లాల్లో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు భద్రాచలానికి తరలిరావడంతో గోదావరి తీరం సందడిగా మారింది.

6

- ఆంధ్రజ్యోతి, భద్రాచలం/ఖమ్మం సాంస్కృతికం



కార్తీక తొలి సోమవారం సందర్భంగా భద్రాచలంలో దీపారాధన

నిర్మాణ పనుల్లో నాణ్యతకే ప్రాధాన్యం

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం నగరంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలకు ప్రభుత్వం అధికంగా ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 18వ డివిజన్‌లోని శ్రీరాంనగర్‌లో టీయూఎఫ్‌ఐడీసీ కింద రూ.కోటి 75లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, నిబంధనలకు అనుగుణంగా రోడ్లు అందంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డుపై పడ్డ వర్షపు నీరు నేరుగా డ్రెయిన్‌లోకి వెళ్లేలా రోడ్డు లెవల్ పాటించాలన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. దుకాణదారులు డ్రెయిన్లు, రోడ్లను ఆక్రమించవద్దన్నారు. నదుల్లో ఇళ్ల నిర్మాణం, కాలువలు, చెరువుల ఆక్రమణలు జరిగితే ప్రజలకు ఇబ్బందులు వస్తాయన్నారు. మున్నేరు వరదల సమయంలో ఖమ్మం నగరంలో ఇదే జరిగిందన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి పని పదికాలాలపాటు ఉండేలా చేపట్టాలని సూచించారు. ఖాళీప్లాట్లు పరిశుభ్రంగా ఉండేలా యాజమానులు చర్యలు తీసుకోవాలని, లేదంటే అపరిశుభ్రతతో ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్‌తో పాటు కార్పొరేటర్లు కమర్తపు మురళి, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్‌హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌డబ్ల్యుఈ రోడ్ల నిర్మాణానికి అనుమతులివ్వండి

మంత్రి కొండా సురేఖకు మంత్రి తుమ్మల లేఖ 6

మొక్కుబడి కొనుగోళ్లు

- ఉమ్మడి జిల్లాలో నామమాత్రంగా సీసీఐ కేంద్రాలు
- అనేక కేంద్రాల్లో ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు
- ప్రారంభించిన చోట కొనుగోళ్లలో కొర్రీలు
- తేమపేరుతో తిరస్కరిస్తున్న నిర్వాహకులు
- ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారుల దందా
- రవాణా ఖర్చులు భరించలేక వచ్చినకాడికి అమ్ముకుంటున్నరైతులు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో వెలుగుచూసిన వాస్తవాలు

పత్తి రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా మారాయి. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాల్సిన సీసీఐ తేమ పేరుతో ఆంక్షలు పెట్టి పత్తిని తిరిగి పంపిస్తోంది. దీంతో రైతులు కిరాయిల భారం మోయలేక సమీపంలోని దళారులకు, కాటన్‌మిల్లుల యజమానులకు వచ్చిన కాడికి పత్తిని అమ్మేసి వెళ్లిపోతున్నారు. దీంతో సీసీఐ కొనుగోళ్లలో కంటికి కనిపించని దందా కొనసాగుతోంది. పత్తిరైతుకు రావాల్సిన గిట్టుబాటు ధర వ్యాపారుల సొంతమవుతోంది. ఇంకా ఉమ్మడిజిల్లాలో కొన్నిచోట్ల పత్తి కొనుగోలు కేద్రాలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో ప్రైవేటు వ్యాపారులతో పాటు ఖమ్మంమార్కెట్‌లో జోరుగా కొనుగోలు సాగుతుండగా సీసీఐ కేంద్రాల్లో మాత్రం నామమాత్రంగానే సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీసీఐ కొనుగోలు కేంద్రాల పరిస్థితిపై సోమవారం 'ఆంధ్రజ్యోతి' విజిట్ నిర్వహించగా అనేక లోపాలు బయటపడ్డాయి.

ఆంధ్రజ్యోతి విజిట్

ఖమ్మం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పత్తి సీజన్ ముమ్మరమైనా కొనుగోళ్లు నామమాత్రంగానే సాగుతున్నాయి. జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు కొన్నిచోట్ల ఆలస్యంగా ప్రారంభించగా.. మరికొన్ని చోట్ల ప్రారంభించినా కొనుగోళ్లు మాత్రం చేయడంలేదు. ఖమ్మంజిల్లా పరిధిలో రూరల్ మండలంలోని వెంకటగిరి తల్లంపాడు, పొన్నెకల్, తిరుమలాయపాలెం మండలం, గోవిందుతండా, మధిర మండలం మాటూరు, దెందుకూరు, ఇల్లందులపాడు, ముదిగొండ మండలం సువర్ణాపురం, తల్లాడలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. మధిర మండలంలో నామమాత్రంగానే కొనుగోళ్లు సాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ మార్కెట్ శాఖ పరిధిలో సోమవారం అశ్వాపురం, బూర్గంపాడు, సుజాతనగర్, కారేపల్లి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పత్తి సీజన్ ప్రారంభమై బహిరంగ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నా.. అనుమతులు జాప్యం కావడంతో భద్రాద్రి జిల్లాలోని సీసీఐ కేంద్రాల్లో ఇప్పటికీ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. సోమవారమే కేంద్రాలు తెరుచుకున్నాయి. ఖమ్మం జిల్లా పరిధిలో సీసీఐ ఇప్పటి వరకు కేవలం 175 మెట్రిక్ టన్నుల పత్తి మాత్రమే కొనుగోలు చేసింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో 5వేల మె.ట పత్తి కొనుగోళ్లు జరిగాయి. వ్యవసాయ మార్కెట్‌లో ప్రైవేటు వ్యాపారులు ముమ్మరంగా పత్తి కొనుగోలు చేస్తుంటే సీసీఐ కేంద్రాల్లో మాత్రం మొక్కుబడిగా సాగుతోంది.

ప్రైవేటులో తగ్గుతున్న ధర..

సీసీఐ కేంద్రాల్లో పత్తిలో 8శాతం తేమ ఉంటే క్వింటాకు రూ.7,521, 9శాతం తేమ ఉంటే రూ.7,445, 10శాతం తేమ ఉంటే రూ.7,370, 11శాతం తేమ ఉంటే రూ.7,295, 12శాతం ఉంటే రూ.7,220 ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. అయితే ప్రైవేటు వ్యాపారుల మాత్రం రూ.6వేలకే కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత ఉంటే రూ.6,300 ధర పెడుతున్నారు. సీసీఐకి ప్రైవేటుకు క్వింటాకు వెయ్యినుంచి రూ.1,500 వరకు ధరలో వ్యత్యాసం ఉంది. కొందరు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద పత్తి కొనుగోలు కమిషన్ ఏజెంట్ల వద్ద పెట్టుబడి తీసుకుంటే ఈ ధర మరింత తగ్గుతుంది. దీంతో పత్తి కొనుగోళ్లలో రైతులు భారీగా నష్టపోతున్నారు.



తేమశాతం పరిశీలిస్తున్న సీసీఐ సిబ్బంది



పాతర్లపాడు కాటన్‌మిల్లు వద్ద పత్తి లోడ్లు

సీసీఐలో తేమపేరుతో పంట వెనక్కి.

జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు కొన్నిచోట్ల మొక్కుబడిగా సాగుతున్నాయి. ఖమ్మంరూరల్, ముదిగొండ మండలాల్లో కొనుగోళ్లు సాగుతున్నా తేమ పేరుతో చాలా వరకు పంటను తిరస్కరిస్తున్నారు. తేమ అధికంగా ఉందని పంటను వెనక్కి పంపుతున్నారు. దీంతో రైతులు మళ్లీ వ్యాన్ల కిరాయిలు, కూలీల కిరాయిలు భరించలేక అక్కడే ఉన్న ప్రైవేటు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిన్నింగ్ మిల్లులే అడ్డాగా కొంతమంది దళారులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద ప్రైవేటుగా పత్తి కొనుగోళ్లు చేసి తర్వాత వేరే రైతుల పేర్లపై సీసీఐకి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వ్యవసాయశాఖ అధికారులు పాసుపుస్తకం ఉన్న రైతులకు పత్తి సాగు చేసినట్లు ధ్రువీకరణ ఇవ్వాల్సి ఉంది. గతంలో పనిచేసిన ఏఈవోలు పత్తి పొలాలను సైతం వరిపొలాల కింద రికార్డు చేశారు. దీంతో కొంతమందికి పత్తి సీసీఐకి అమ్మాలంటే కొత్తగా వచ్చిన ఏఈవోలు మళ్లీ ఫీల్డ్ విజిట్ చేసి మార్పులు చేయాల్సి వస్తోంది. నమ్మకమైన రైతులున్నచోట వారి పేరుతో కొందరు (మిగతా 6వ పేజీలో)



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

రేషన్‌కార్డు లేకపోయినా

ఇందిరమ్మ ఇల్లు

- మొదటివిడతలో ఇచ్చేందుకు ప్రభుత్వ నిర్ణయం
- రెవెన్యూ, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి

కూసుమంచి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డు లేకపోయినా మొదటి విడతలోనే అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంజిల్లా కూసుమంచిలోని తన క్యాంపుకార్యాలయంలో సోమవారం తిరుమలాయపాలెం మండల ప్రజాప్రతినిధులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు పేద, నిరుపేద అనే కేటగిరీల వారీగా దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా ఇళ్లు ఇస్తామన్నారు. మొదటివిడతలో రేషన్‌కార్డులు లేకపోయినా అర్హులందరికీ ఇల్లు ఇస్తామన్నారు. త్వరలోనే రేషన్‌కార్డుల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, రెండోవిడతలో రేషన్‌కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులవుతారని మంత్రి తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండాలని ఆదేశించారు. అర్హులైన వికలాంగులు, వృద్ధులు, వితంతువులను గుర్తించాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధిపనులను వేగిరం చేసి వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వచ్చే ఏడాదిలోగా అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరీ చేసి పూర్తిచేస్తామన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై ఆయాశాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కార్తీకపౌర్ణమి పూజల్లో పాల్గొనాలని మంత్రికి ఆహ్వానం

కూసుమంచిలోని శివాలయంలో 15న కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేకపూజలు, అభిషేకాల్లో పాల్గొనాలని మంత్రి పొంగులేటిని ఆలయ ఈవో శ్రీకాంత్, ప్రధాన అర్చకులు శేషగిరిశర్మ ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రదీప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీను, కందుల వెంకన్న ఉన్నారు. అనంతరం లోక్యాతండాలో జర్పుల మోతీలాల్ కుమారుడి వివాహవేడుకలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం వడిత్య సేట్‌రాంనాయక్ ఇంట్లో తేనేటివిందు స్వీకరించారు. తండాలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు.

రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

- ఖమ్మం జిల్లాలో 6,33,304 ఇళ్లు
- 3,719 ఎన్యుమరేటర్ల నియామకం
- భద్రాద్రి జిల్లాలో 3,17,615 ఇళ్లలో సర్వే
- 2,761 మంది ఎన్యుమరేటర్లు..
- మధ్యాహ్నం వరకే ప్రాథమిక పాఠశాలలు



మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం అర్బన్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనకు జిల్లాలో రంగం సిద్ధమైంది. 6వ తేదీ నుంచి జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. 15 రోజుల్లో సమగ్ర సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 6లక్షల 33 వేల 304ఇళ్లు ఉన్నట్లు నిర్ధారించారు. ఆ ఇళ్లను 3,673 బ్లాక్‌లుగా విభజించారు. వాటి ప్రకారం 3,719 ఎన్యూమరేటర్లను నియమించారు. వీరిలో 1,518 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉండగా 1,158 మంది అంగన్‌వాడీ టీచర్లను సర్వేకు వినియోగించనున్నారు. మొత్తం 314 మంది సూపర్‌వైజర్లను నియమించారు. కులగణన ప్రారంభానికి ముందే ఆయా వార్డులు, గ్రామాలకు ఎన్యూమరేటర్లు వెళ్లి ఇళ్ల వివరాలను సేకరించారు. 6వ తేదీ నుంచి జిల్లాలోని 589 పంచాయతీలు, 126 వార్డుల్లో కులగణనకు అధికారులు వెళ్లనున్నారు. ఒక్కో ఎన్యూమరేటర్ 150 ఇళ్లలో (మిగతా 6వ పేజీలో)

సర్వేలో పొరపాట్లు జరగొద్దు 6

పక్కా ప్రణాళికతో వివరాలు సేకరించాలి : కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఏనుగుల దాడిలో ఆర్మీ జవాన్ మృతి

- అస్సాంలోని ఠాకూర్‌బరి రంగపురలో ఘటన
- భద్రాచలంలో విషాదం



కొంగ సాయిచందర్‌రావు (ఫైల్)

భద్రాచలం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అస్సాంలో ఆర్మీ జవానుగా పని చేస్తున్న భద్రాచలం వాసి కొంగ సాయిచందర్‌రావు (42) ఆదివారం విధుల్లో ఉండగా ఏనుగుల గుంపు దాడిలో మృతిచెందారు. దీంతో భద్రాచలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆర్మీలో నాయబ్ సుబేదారుగా పనిచేస్తున్న సాయి చందర్‌రావుతోపాటు పలువురు ఆర్మీ జవాన్లు అస్సాంలోని ఠాకూర్‌బరి రంగపుర సమీపంలో విధి నిర్వహణలో ఉండగా ఒక్కసారిగా ఏనుగుల గుంపు వారిపై దాడి చేసింది. ఈ సమయంలో వారు తప్పించుకునేందుకు పరుగెడుతుండగా సాయిచందర్‌రావు అదుపుతప్పి పడిపోవడంతో ఒక ఏనుగు అతడిని బలంగా తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్మీ అధికారులు అతడి మృతదేహాన్ని స్వగ్రామమైన భద్రాచలానికి పంపించారు. సోమవారం అర్ధరాత్రికి మృతదేహం భద్రాచలం చేరుకుంది. 2002లో భారత సైన్యంలో చేరిన సాయిచందర్‌రావు చిన్న వయస్సులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. దాంతో భద్రాచలంలోని సాయిచందర్ నివాసంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అంతలోనే విషాదం..

సాయిచందర్‌రావు స్వతహాగా కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చేవాడు కావడంతో అతడు తరచూ భద్రాచలం వచ్చి తన తల్లి దేవి, సోదరుడు భాను, మేనత్త తడికెల కుమారి, ఇతర కుటుంబ సభ్యులను కలిసి వెళ్తుంటాడు. ఆరు నెలల క్రితమే చివరిసారి భద్రాచలం వచ్చి వెళ్లాడు. మరోసారి డిసెంబర్‌లో వస్తానని కుటుంబ సభ్యులతో తెలిపాడు. ఇంతలోనే ఊహించిన ఈ విషాదం జరగడంతో ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలింది. కాగా సాయిచందర్‌రావుకు భార్య స్రవంతి, ఒక బాబు, పాప ఉన్నారు. వారు అతడితో అస్సాంలోనే ఉంటున్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టాలి

పార్టీ పార్లమెంట్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం

ఖమ్మం మామిళ్లగూడెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పార్టీకి పునర్వైభవాన్ని తీసుకురావడంతో పాటు సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఖమ్మంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్‌ను రూ.2 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచినట్లు తెలిపారు. కార్యకర్త మరణిస్తే తక్షణసాయంగా రూ.10వేలు ప్రకటించారన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లోనూ నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్క కార్యకర్త తన సెల్‌ఫోన్ ద్వారా రూ.100 చెల్లించి సభ్యత్వ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు, జిల్లా, మండల, గ్రామ నాయకులు విభేదాలు పక్కన పెట్టి బాధ్యతగా తమ గ్రామాల్లో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కేతినేని హరీష్, కనగాల సాంబశివరావు, కొండబాల కరుణాకర్, మల్లాది హనుమంతరావు, ఆరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని, మల్లంపాటి అప్పారావు, చావా రామారావు, చేకూరి శేఖర్‌బాబు, దోమందుల సామిల్, కాట్రం స్వామి, తేళ్ల చెన్నయ్య, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య, రావుట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంఆర్ అవినీతిలో రికవరీపై జాప్యమెందుకు?

సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మంటౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారంలో భారీ అవినీతి జరిగిందని, తప్పిదాలకు పాల్పడిన రైసుమిల్లుల యజమానుల ఆస్తుల రికవరీలో జాప్యమెందుకు చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గత మూడేళ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఎంఆర్ విషయంలో కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, కొందరు అధికారులు ఈ విషయంలో పెద్దఎత్తున లంచాలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విజిలెన్స్ దాడుల తరువాత కొణిజర్ల మండలంలోని ఒక రైస్మిల్లుకు రూ.81 కోట్లు చెల్లించాలని అధికారులు ఆదేశించారని, ఈ విషయంలో గోప్యత పాటించటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఇందుకు సంబంధించి కొందరు అధికారులకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నప్పటికీ కేవలం బదిలీలతో సరిపెట్టారని పోటు ప్రసాద్ పేర్కొన్నారు. కాగా కొందరు ఉద్యోగులపై ఇంత వరకూ చర్యలు లేవన్నారు. సీఎంఆర్ విషయంలో తప్పిదాలకు పాల్పడిన మిల్లు యజమానుల ఆస్తులను జప్తు చేయాలని, అధికారులు చర్యలు తీసుకోకపోతే పౌరసరఫరాల కార్యాలయం వద్ద అలాగే ఎగవేతకు పాల్పడిన రైస్మిల్లుల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నేడు ఖమ్మంలో రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం

వేలాదిమంది గిరిజనులతో సంస్కృతి సంప్రదాయాలతో ప్రదర్శన

ఖమ్మంటౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి గిరిజన సదస్సును నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ తెలిపారు. సమ్మేళనం నిర్వహించే ప్రాంతాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, భూక్యా శ్రీనివాస్‌నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర రైతు విభాగం బాణోత్ కిషన్ నాయక్, గిరిజన సంఘం నగర నాయకులు డుంగ్రోత్ శంకర్ నాయక్, బోడ మోహన్‌నాయక్, దారావత్ ప్రభాకర్‌నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10గంటలకు పెవిలియన్ గ్రౌండ్‌నుంచి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలతో భారీ ప్రదర్శన ఉంటుందని, అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో సమ్మేళనం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో గిరిజన ఉద్యోగ సంఘాలు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొంటారని శ్రీరాంనాయక్ పేర్కొన్నారు.

వైరాలో వందపడకల ఆస్పత్రి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ
- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అప్రమత్తత
- 50పడకల నుంచి వందపడకలకు ప్రభుత్వ ఆదేశాలు
- కొనసాగుతున్న టెండర్ల ప్రక్రియ


టెండర్ల ప్రక్రియపై అధికారులను ప్రశ్నిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

వైరా, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు వైరాలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆమేరకు టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టింది. వైరాలో వందపడకలతో నిర్మించే ఏరియా ఆసుపత్రి పరిధిని 50 పడకలకు కుదిస్తూ జూలైలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల విషయాన్ని అంతగా పరిగణలోకి తీసుకోని అధికారులు ఆగస్టు 9వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 జూలై 27వ తేదీన జీవోఆర్టీ నెంబర్ 419 ద్వారా హెచ్ఎం అండ్ ఎఫ్‌డబ్ల్యూ నుంచి వైరాకు వందపడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.37.50కోట్లను మంజూరు చేసింది. అయితే ఈ ఏడాది జూలైలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మించే 12 ఆసుపత్రుల అభివృద్ధిని సమీక్షించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వైరాలో వందపడకల ఏరియా ఆసుపత్రికి బదులు 50పడకల ఆసుపత్రిని నిర్మించాలని జూలై 9న జారీ చేసిన సర్క్యులర్ ఆదేనెల 12వతేదీ నాటికి టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు చేరింది.

ఆగస్టు తొమ్మిది నాటికి పూర్తికాని టెండర్ ప్రక్రియ...

ఓ వైపున జూలై తొమ్మిదినే వందపడకల ఆసుపత్రిని 50పడకలకు కుదిస్తూ జారీ అయిన సర్క్యులర్‌ను టీజీఎంఎస్ఐడీసీ, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ అధికారులు పరిగణలోకి తీసుకోలేదు. దాంతో ఆగస్టు తొమ్మిదో తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైరాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చేపట్టిన పర్యటనల్లో అధికారులు హడావుడిగా వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయించారు. భట్టి విక్రమార్క శిలాఫలకాన్ని ఆవిష్కరించే ముందు అక్కడే ఈ వందపడకల ఆసుపత్రి టెండర్ల ప్రక్రియ, కాంట్రాక్టు ఒప్పందాలు, విధివిధానాల గురించి వైద్యఆరోగ్యశాఖ అధికారులను, వైద్యఆరోగ్యశాఖ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. విధివిధానాలు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండానే ఓవర్ యాక్షన్ చేసిన అధికారులపై భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో టెండర్లు చేపట్టలేదనే విషయాన్ని మాత్రమే చెప్పిన అధికారులు జూలై తొమ్మిదో తేదీనే వందపడకల నుంచి 50 పడకలకు కుదిస్తూ వచ్చిన ఉత్తర్వుల గురించి భట్టి విక్రమార్కకు చెప్పకుండా దాచిపెట్టారనే ఆరోపణలున్నాయి.

భట్టి విక్రమార్క చొరవ, ఎమ్మెల్యే అప్రమత్తత...

ఇక్కడ వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కూడా సేకరించారు. ఈ సమయంలో వందపడకల నుంచి 50 పడకలకు కుదిస్తూ వచ్చిన ఉత్తర్వులు వెలుగులోకి రావడంతో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అప్రమత్తమయ్యారు. ఆ వెంటనే వందపడకల ఆసుపత్రినే నిర్మించాలని సీఎం, డిప్యూటీ సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, ఖమ్మంజిల్లా కలెక్టర్‌కు లేఖలు రాశారు. అంతేకాకుండా భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే స్వయంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని వైరాలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి మళ్లీ ఉత్తర్వులు ఇప్పించారు. ఆ మేరకు టెండర్ల ప్రక్రియ చేపట్టారు. మొత్తంగా వైరాకు వందపడకల ఆసుపత్రి కల సాకారం కాబోతుంది.

బేతుపల్లి రైతులకు న్యాయం చేయాలి

- అర్హులైన అన్నదాతలకు హక్కులు కల్పించాలి
- తహసీల్దార్‌ను ఆదేశించిన మంత్రి తుమ్మల


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని 133 సర్వే నెంబర్‌లో రైతులకు న్యాయం జరిగే విధంగా సర్వే చిత్తశుద్ధితో జరిపించాలని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి తహసీల్దార్ యోగీశ్వరరావును ఆదేశించారు. 'మళ్లీ మొదటికొచ్చిన బేతుపల్లి భూ సమస్య' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడిన విషయం విదితమే. దీనిపై మంత్రి తుమ్మల స్పందించారు. సత్తుపల్లి తహసీల్దార్ యోగీశ్వరరావును సోమవారం పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు సర్వే జరిగినా ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోవటంతో అన్ని హక్కులు ఉండి ఏళ్ల తరబడి భూమిసాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం జరగలేదన్నారు. భూమి లేకుండా కొందరు టైటిల్ పొందినట్లు ఫిర్యాదులున్నాయని నిబంధనలకు విరుద్ధంగా 133 సర్వే నెంబర్‌లో టైటిల్ పొందిన వారిని తొలగించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా నిజాయితీగా ఎంజాయ్‌మెంట్ సర్వే జరగాలని ఆదేశించారు.

వేశ్యకాంతల, దామర చెరువులు సర్వే చేయాలి

సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వేశ్యకాంతల చెరువు, దామర చెరువు శిఖం, ముంపు భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆయా చెరువులను సర్వే చేయించి ఎఫ్‌టీఎల్ గుర్తించి హద్దులు నిర్ణయించాలని మంత్రి తుమ్మల తహసీల్దార్‌ను ఆదేశించారు. 20 ఏళ్ల క్రితం చెరువులు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో గుర్తించి జలవనరుల శాఖ, రెవెన్యూ, మునిసిపాలిటీ అధికారులు సంయుక్తంగా చెరువులను సర్వే చేయించి అక్రమణలు జరగకుండా చూడాలన్నారు.

ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలి

- కార్మికుల ఐక్యత ముందు పాలకులు తలవంచక తప్పదు
- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు


మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యులు

సత్తుపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వజ్రాల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సత్తుపల్లిలో నిర్వహించిన స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికలు ఎప్పుడు ప్రశ్నించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని, కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని కోరారు. ఆర్టీసీలో కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నించే, ప్రతిఘటించే వ్యవస్థను నిర్వీర్యంచేస్తూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. చట్టప్రకారం రావాల్సిన వాటిని ఇవ్వడం లేదని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం వద్ద చర్చించే అవకాశం ఇవ్వడం లేదని, వ్యక్తిగత సమస్యలు తప్ప రాజ్యాంగం కల్పించిన సమష్టి బేరసారాల హక్కును నిరాకరిస్తూ వస్తున్నారన్నారు. అటు ప్రభుత్వం, ఇటు ఆర్టీసీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు కార్మికులలో తీవ్ర అసంతృప్తిని కలిగించిందన్నారు. అదేవిధంగా ప్రజాతంత్ర హక్కుల పునఃరుద్దరణ కోసం జరిగే ఆందోళనలో కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు బీ.రాంబాబు, పిట్టల సుధాకర్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు వింజమూరి ప్రభాకరరావు, సీహెచ్‌వీ.కృష్ణారెడ్డి, సభ్యులు రాంబాబు, దొరబాబు, వెంకటయ్య, జగన్నాథం, కృష్ణవేణి, ఏ.పద్మావతి, వేణుగోపాలరెడ్డి, సైదిరెడ్డి, ఎస్పీ.రావు, ఎంవీ.రావు, ఎంఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాడు అటెండర్.. నేడు ఆరు మండలాలకు అధికారి

అటెండర్ నుంచి అసిస్టెంట్ లేబర్ అధికారిగా ఎదిగిన నాగరాజు



మణుగూరుటౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు అధికారులు చెప్పిన పనులు చేయడం ఆయన విధి. రోజు వారి కూలీగా పనిచేసే ఆఫీసు బాయ్ ఆయన నేడు ఆరు మండలాలకు ఓ బాధ్యత గల ఉన్నతాధికారిగా ఎదిగాడు. ఆయనే మణుగూరు అసిస్టెంట్ లేబర్ అధికారి బండి నాగరాజు.తండ్రి కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఉద్యోగ కాలంలో మరణించడంతో కారుణ్య పథకం కింద 1996జనవరిలో నాగరాజు అటెండర్‌గా ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో 10వ తరగతి అర్హతతో ఉద్యోగ విధుల్లో చేరాడు. ఉద్యోగం చేస్తూ 2003లో ఇంటర్ పాస్ అయ్యాడు. అప్పటి నుంచి 2016వరకు ఖమ్మంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసులో పనిచేస్తూ డిగ్రీ పట్టా పొందాడు. 2016 నుంచి 2021 వరకు మహబూబాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విధులు నిర్వహించారు. 2021లో అసిస్టెంట్ లేబర్ అధికారిగా పదోన్నతి పొంది మణుగూరులో పని చేస్తున్నారు. పాల్వంచ, మణుగూరు, బూర్గంపాడ్, అశ్వాపురం, కరకగూడెం, పినపాక మండలాలకు అసిస్టెంట్ లేబర్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయన మణుగూరులో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కార్యాలయమే స్వర్గంగా.. కార్మికులే ప్రాణంగా ఈ అధికారి విధులు పట్ల బాధ్యత కలిగి పనిచేస్తున్నారు. కార్మికులకు సేవలందించడంలో అహర్నిశలు శ్రమిస్తూ ఓ మంచి అధికారిగా గుర్తింపు పొందా రు. బాల కార్మిక సంక్షేమ చట్టాలు అమలు పరచడంలో ఈయన చిత్తశుద్ధితో పనిచేస్తుంటారు. బాలకార్మిక సంక్షేమ పథకాలు, ముస్కాన్ స్మైల్ వంటి పథకాల పట్ల బాలలకు అవగాహన కల్పిస్తున్నారు. బాలలను వేధించడం, బాలకార్మికులతో వెట్టి పని చేయిస్తున్న అనేక యాజమాన్యాలపై ఎన్నో కేసులు పెట్టారు. ప్రైవేటు సంస్థల్లో బాల కార్మికుల అన్యాయాలపై అధికారి విచారణలు చేసి యాజమాన్యాల ద్వారా వారి సంక్షేమాలు అందేలా చేశారు. 1986బాల కార్మిక చట్టం ప్రకారం 9మంది యజమానులపై 20వేల చొప్పున జరిమానా వసూలు చేయించారు. 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు న్యాయం అందజేస్తున్నారు.యాజమాన్యాల ద్వారా మహిళా కార్మికులు మెటర్నటీ అలవెన్సులను ఇప్పించారు. అటెండర్‌గా పనిచేసిన నాగరాజు వివిధ కార్యాలయాల్లో అధికారిగా ఎదగాలని కలలు కనేవారు. ఆ కోరిక అతనిలో మళ్లీ చదువుకోవాలన్నా ఆసక్తిని పెంచింది. ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూనే అదనపు విద్యార్హతలను సాధించి లేబర్ ఆఫీసర్ అయ్యారు.

భద్రాద్రికి కార్తీక శోభ


గోదావరి ఒడ్డున పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

భద్రాచలం/ఖమ్మం సాంస్కృతికం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దామోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నదిలో కార్తీక దీపాలను వదిలారు. గోదావరి ఒడ్డున ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం, భద్రాద్రి దేవస్థానం అనుబంధ ఆలయమైన అన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రాద్రి రామయ్యను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


పూజలు చేస్తున్న భక్తులు

పంచామృతాభిషేకాలు.. భస్మాభిషేకం

కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో తెల్లవారుజాము నుంచే పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కాగా అన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాభిషేకంతో పాటు సహస్రధారతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భస్మాభిషేకం నిర్వహించారు. భద్రాద్రి దేవస్థానం తరఫున భస్మాభిషేకం కోసం ఈవో ఎల్. రమాదేవి విభూదిని అర్చకులకు అందజేశారు.

గోదావరికి ప్రత్యేక హారతి

కార్తీక తొలి సోమవారం రోజున సాయంత్రం గోదావరి నదికి ప్రత్యేక హారతిని భద్రాద్రి దేవస్థానం వైదిక సిబ్బంది సమర్పించారు. కార్తీకమాసంలో అన్ని సోమవారాల్లోనూ గోదావరికి ప్రత్యేక హారతులు సమర్పించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్‌లు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో తొలిసారిగా నాలుగు సోమవారాలు భద్రాచలంలో గోదావరికి ప్రత్యేక హారతి సమర్పించనున్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చలిని సైతతం లెక్క చేయకుండా మహిళలు తెల్లవారుజామునే నదీ స్నానాలు ఆచరించి ఆలయాలకు బారులుతీరారు. ఇరు జిల్లాల్లోని శైవ క్షేత్రాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు ఝామునుంచే శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. నగరంలోని గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం, సుగ్గల వారి తోట శివాలయం, బ్రాహ్మణ బజార్ శివాలయం, పోలీస్‌లైన్‌లోని శివపంచాయతనంల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది.

కిటకిటలాడిన కూసుమంచి శివాలయం


శివాలయంలో భక్తుల పూజలు

కూసుమంచి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కూసుమంచిలోని కాకతీయుల నాటి శివాలయం కిటకిటలాడింది. కార్తీకమాసం మొదటిసోమవారం పురస్కరించుకుని పెద్దఎత్తున భక్తులకు ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఓం నమఃశివాయ అంటూ పంచాక్షరీ మంత్రంతో ఆలయం మార్మోగింది. ఆలయ ప్రధానఅర్చకులు శేషగిరి శర్మ మహాశివునికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో కార్తీక దీపాలను వెలిగించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాదాయ ధర్మాదయశాఖ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఎల్‌డబ్ల్యూఈ రోడ్ల నిర్మాణానికి అనుమతులివ్వండి

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు మంత్రి తుమ్మల లేఖ



ఖమ్మం(ఆంధ్రజ్యోతిప్రతినిధి)/కొత్తగూడెం(ఆంధ్రజ్యోతి), నవంబరు 4: జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎల్‌డబ్ల్యూఈ కింద మంజూరైన నిధులతో రోడ్ల పనులు చేపట్టేందుకు అటవీశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర అటవీపర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పలు రోడ్లు, భవనాలు మంజూరయ్యాయని, వాటికి అనుమతులు ఇవ్వాలని ఆ లేఖలో కోరారు. ఆయా ప్రాంతాల్లో అటవీ అనుమతులు మంజూరు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. మారుమూల ప్రాంత అభివృద్ధి పథకం కింద తాను గతంలో పట్టుబట్టి నిధులు మంజూరుచేయించానని, ప్రధానంగా ఎల్‌డబ్ల్యూఈ పథకంలో 2018, 2022లో పేజ్-1, 2, 3 కింద నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అటవీశాఖ అనమతులు లేకపోవడంతో ఈ పనులు ప్రారంభం కాలేదన్నారు. వాటికి అనుమతులు ఇస్తే పనులు చేపడతామన్నారు. ఈ రహదారుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంత అభివృద్ధితో పాటు మండల కేంద్రాలకు, కుగ్రామలకు రహదారి సౌకర్యం కలుగుతుందన్నారు. గిరిజనుల రహదారుల సమస్యలు తీరి వారుకూడా ప్రగతిబాటలో పయనిస్తారని మంత్రి తుమ్మల తెలిపారు. మారుమూల అటవీప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధితో పర్యాటకంగా కూడా కొన్ని ప్రదేశాలను అభివృద్ధి చేసే అవకాశం ఉందని వివరించారు.

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మూడువిడుతల్లో 28రోడ్లు మంజూరయ్యాయని, 18రోడ్లు నిర్మాణంలో ఉండగా ఆరు రోడ్లు రిజక్టయ్యాయన్నారు. ఇంకా ఎనిమిది రోడ్లకు అటవీశాఖ అనుమతి రావాల్సి ఉందన్నారు. అందులో మరుకోడు నుంచి అడవిరామవరం రోడ్డు, సాయనపల్లి నుంచి అడవిరామవరం, కుర్నపల్లి నుంచి నిమ్మలగూడ, బట్టిపల్లి నుంచి కుర్నపల్లి, ఆళ్లపల్లి నుంచి వెంకటాపురం, పెద్దమిడిసిలేరు నుంచి బత్తినపల్లి, ఆర్అండ్‌బీ రహదారి నుంచి రాచన్నగూడెం, వీరాపురం నుంచి గుండాల రోడ్లకు సంబంధించి అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. సత్వరం ఈ లేఖను పరిశీలించి అటవీశాఖ అనుమతులు ఇచ్చేలా కృషిచేయాలని మంత్రి తుమ్మల కోరారు.

రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

(5వ పేజీ తరువాయి)

సర్వే చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఒక వేళ ఒక బ్లాక్‌లో 175కంటే ఎక్కువ ఇళ్లు ఉంటే అదనంగా మరో ఎన్యుమరేటర్‌ను కేటాయించారు.

75 అంశాలతో వివరాల సేకరణ

సమగ్ర కుటుంబ సర్వే కోసం 75 అంశాలతో ఉన్న ప్రశ్నావళిని ప్రభుత్వం సిద్ధం చేసింది. వీటిలో ఆ కుటుంబానికి చెందిన సమగ్ర వివరాలు అందులో పొందపరచనున్నారు. మొత్తం 7 పేజీలను రూపొందించింది. కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, యజమానికి సంబంధించిన వివరాలు, పార్ట్-2లో సామాజిక వర్గం, కులం, మతం, మాతృభాష, ఉపకులం, వైవాహిక పరిస్థితి, విద్యార్హతలు, ఉద్యోగం, కులవృత్తులు, వార్షిక ఆదాయం, స్థిరాస్థులు, పంట భూములు, ధరణి పాస్‌పుస్తకం, రిజర్వేషన్ ప్రయోజనాలకు కూడా వీటిలో పొందుపరచనున్నారు. దీంతో ఒక్కో కుటుంబానికి కనీసం అరగంటకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. ఇలా రోజుకు పది ఇళ్ల చొప్పున 15రోజుల్లో ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఇళ్లను సర్వే చేయాల్సి ఉంటుంది. కులగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ఎప్పుడు ఏ గ్రామం, వార్డుకు వస్తారనే వివరాలను ముందుగానే సామాజిక మాధ్యమాలు, డప్పు చాటింపుల ద్వారా ప్రజలకు తెలియజేయనున్నారు.

జిల్లాలో 1,518 మంది ఉపాధ్యాయులతో..

కాగా కులగణనలో 1,518 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, 1,158 మంది అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు, సీఆర్పీలు, వీవోలు, భాగస్వామ్యం చేయనున్నారు. మధ్యాహ్నం తర్వాత ఆయా ఉపాధ్యాయులు కులగణనలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. దాంతో ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1గంట వరకే నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎంపిక చేసిన ఉపాధ్యాయులు కులగణనలో పాల్గొనాల్సి ఉంటుంది. కులగణన విధులు కేటాయించిన ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో ప్రణాళిక విభాగం అధికారుల సూచన ప్రకారం ఎన్యుమరేషన్ విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. సర్వే చేసిన వివరాలను ఎప్పటికప్పుడు మండలాల వారీగా వివరాలను పొందుపరచనున్నారు.

ప్రత్యేక అధికారులు వీరే..

జిల్లాలో 589 పంచాయతీలు, 126వార్డులకు ఎన్యుమరేటర్లను వినియోగిస్తుండగా ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ఖమ్మం నియోజకవర్గానికి జడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, పాలేరుకు అడిషనల్ డీఆర్డీవో నూరుద్దీన్, వైరాకు డీఎల్పీవో రాంబాబు, సత్తుపల్లికి కల్లూరు ఆర్డీవో, మధిరకు ఖమ్మం ఆర్డీవోను నియమించారు. ఖమ్మంలో అదనపు కలెక్టర్ శ్రీజ ప్రత్యేక అధికారిగా పర్యవేక్షించనున్నారు.

భద్రాద్రి జిల్లాలో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 3లక్షల 17వేల 615 ఇళ్లలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించనున్నారు. ఇందుకోసం మొత్తం 2,761ఎన్యుమరేటర్లను, 276మంది సూపర్‌వైజర్లను నియమించారు. వీరిలో 1,900మంది ఎస్జీటీలు, 164మంది పీజీ హెచ్ఎంలు సేవలను కుటుంబసర్వేకు వినియోగిస్తున్నట్లు జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు తెలిపారు.

మొక్కుబడి కొనుగోళ్లు

(5వ పేజీ తరువాయి)

వ్యాపారులు పత్తిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

పత్తి ఉత్పత్తి ఒకచోట.. సీసీఐ మరోచోట

ఉమ్మడి జిల్లాలో పత్తి అధికంగా పండుతున్న మండలాల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు పెట్టలేదు. జిన్నింగ్ మిల్లులున్న చోటనే పత్తి కొనుగోలు చేయడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైతులపై రవాణా చార్జీల భారం పడుతోంది. మినీ వ్యాన్లు, ఆటోలు, లారీల్లో సీసీఐకి తీసుకురావాలంటే రైతులపై రూ.వేల ఖర్చు పడుతోంది. కామేపల్లి, రఘునాథపాలెం, కొణిజర్ల, కూసుమంచి, నేలకొండపల్లి, చింతకాని, ఏన్కూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు, కొత్తగూడెం, పాల్వంచరూరల్, టేకులపల్లి, ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి, పినపాక, మణుగూరు, దుమ్ముగూడెం చర్ల తదితర మండలాల్లోనూ పత్తి సాగవుతోంది. ఆ మండలాల్లో ఎక్కడా సీసీఐ కేంద్రాలు లేవు. భద్రాచలం డివిజన్‌లో పండించిన పత్తిని బూర్గంపాడు మండలం లక్ష్మీపురం తీసుకొచ్చి అమ్ముతున్నారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల నుంచి పత్తి సీసీఐకి తేవాలంటే రైతులకు రవాణ భారం క్వింటాకు రూ.1,500పైగానే పడుతుండడంతో స్థానికంగానే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముతున్నారు. ఇప్పటికైనా సీసీఐ పత్తి కొనుగోళ్లను ముమ్మరం చేయకపోతే సీసీఐ ఉన్నా రైతులకు గిట్టుబాటు ధర దక్కే అవకాశం లేకుండా పోతుంది. కొంత మంది ప్రైవేటు వ్యాపారులు రైతులనుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి చివరిలో సీసీఐకి విక్రయించే ప్రయత్నంలో ఉన్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.

సర్వేలో పొరపాట్లు జరగొద్దు

- పక్కా ప్రణాళికతో వివరాలు సేకరించాలి
- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


హాజరైన జిల్లా అధికారులు

ఖమ్మంకలెక్టరేట్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను పక్కాప్రణాళికతో, పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6,33,304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామన్నారు. వివిధ శాఖల నుంచి గెజిటెడ్ అధికారులను సూపర్వైజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా నియమించామన్నారు. ఒక ఎన్యుమరేషన్ బ్లాక్‌కు ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75 ప్రశ్నలు ఉన్నాయని, ఒక ఇంటి సర్వేకు 30నిమిషాల సమయం పడుతుందన్నారు. ఒక సర్వేయర్ రోజుకు 10 ఇళప్లు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. 6, 7, 8 తేదీల్లో ఇళ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఒక్కో సర్వేయర్‌కు 150ఇళ్లు కేటాయించామని, రోజువారి లక్ష్యం పెట్టుకొని 15రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని, వీరిని మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



గండుగులపల్లి వ్యవసాయక్షేత్రంలో తుమ్మల

వ్యవసాయ క్షేత్రంలో తుమ్మల

దమ్మపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉదయం 5గంటలకే గండుగులపల్లిలోని తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న తుమ్మల ఏమాత్రం ఖాళీ సమయంలో దొరికిన తన సొంత గ్రామం గండుగుపలికి వచ్చి వ్యవసాయక్షేత్రాలలోని పంటలను పరిశీలిస్తారు. వ్యవసాయ క్షేత్రాల పరిశీలన అనంతరం ఆయన నివాసంలో పలువురు తుమ్మలను కలిసారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మాట్లా రాగమయిదయానంద్ తుమ్మలను కలిసారు. సత్తుపల్లి జామా మసీదు నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి మసీదుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని తుమ్మల కోరారు. అశ్వారావుపేట విద్యుత్ శాఖ నూతన ఏడీఏ, ఏఈలుగా బి. వెంకటరత్నం రవి, రమేష్ తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. తుమ్మలను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్, కొయ్యల అచ్యుతరావు, కేవీ సత్యనారాయణ, కోటగిరి బుజ్జిబాబు కాసాని నాగప్రసాదు, ఎర్రా వసంతరావు తదితరులు ఉన్నారు.

చెల్లెమ్మా.. స్టాల్ బాగా నడుస్తోందా

ఖమ్మం కలెక్టరేట్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆయన జిల్లాకు బాస్.. ఆయన వాహనాన్ని అనుసరిస్తూ పోలీసులు అధికారులు వస్తుంటారు.. కలెక్టర్ వాహనం ఒక్క సారిగా ఓ టీస్టాల్ దగ్గర ఆగి అందులో నుంచి కలెక్టర్ దిగి.. చాయ్ దుకాణంలోకి వెళ్తారని ఎవరైనా ఊహిస్తారా... కానీ అచ్చం అలాగే జరిగింది.. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సోమవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్ వద్దకు తన వాహనాన్ని తీసుకెళ్లి ఒక్కసారిగా దిగి చాయ్ దుకాణంలోకి వెళ్లారు. స్త్రీ టీ నిర్వాహకురాలితో మాట్లాడారు. " చెల్లెమ్మ చాయ్ సెంటర్ మంచిగా నడుస్తుందా, వ్యాపారం అనుకూలంగా ఉందా.. రోజుకు ఎన్ని టీలు అమ్ముతున్నావు... బస్ స్టాప్ లోనే టీ స్టాల్ ఉందిగదా గిరాకి ఉందా అని ఆప్యాయంగా " మాట్లాడారు. టీ తాగుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించే అవసరం ఉందా అని అడిగారు. మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతినిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. చేయూత ఇచ్చే బాధ్యత మాది.. మీ తల రాతలు మార్చుకునే శక్తి మీదని కలెక్టర్ అన్నారు.



టీ తాగుతూ ముచ్చటిస్తున్న కలెక్టర్

క్రైం సమాచారం

చేప పిల్లల మృత్యువాత



మృత్యువాత పడిన చేపపిల్లలు

దుమ్ముగూడెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకం ద్వారా సోమవారం ఉచితంగా అందజేసిన చేపపిల్లలు చెరువుల్లో వేసిన వెంటనే మృత్యువాత పడ్డాయి. సింగారం పంచాయతీ పరిధిలోని రెండు చెరువుల్లో ఇదే పరిస్థితి తలెత్తింది. అల్లివాగు చెరువులో వేసిన 25వేల చేప పిల్లలు, ఎన్ లక్ష్మీపురం బతకయ్య చెరువులో వేసిన ఐదు వేల చేప పిల్లల్లో తొంభైశాతం మృతిచెందాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద రెండు చెరువులకు కలిపి 30 ప్యాకెట్లలో చేపపిల్లలను స్థానిక ఆదివాసీ సొసైటీ సభ్యులకందజేశారు. ప్యాకింగ్ సరిగ్గా లేకపోవడం లేదా ఆక్సిజన్ సరిపడనంత నింపకపోవడం వంటి సమస్యలతో చేపపిల్లలు మృతిచెందాయని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. ఏటా చెరువుల్లో చేపపిల్లలు వేస్తున్నామని, ఎప్పుడు ఇలా జరగలేదని వాపోయారు. ఈ విషయమై జిల్లా మత్స్య శాఖ అధికారి తియాజ్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ ప్యాకింగ్, ఆక్సిజన్ ఫిల్లింగ్ అంతా సవ్యంగానే జరిగిందన్నారు. రవాణాలో నిర్లక్ష్యం జరిగి ఉండొచ్చన్నారు. చనిపోయిన వాటి స్థానంలో మరోమారు చేపపిల్లలను పంపిణీ చేస్తామన్నారు.

జూపెడలో దొంగతనం

తిరుమలాయపాలెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని జూపెడలో సోమవారం ఓ ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన పూజల శ్రీను ఇంట్లో ఎవరు లేని సమయంలో కొందరు తాళం పగులగొట్టి నాలుగుతులాల బంగారంతో పాటు రూ.6వేల నగదు ఎత్తుకెళ్లారు. తిరుమలాయపాలెంలో కూడా ఇప్పల వెంకటేశ్వర్లు డబ్బాకొట్టులో ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. మద్యం సీసాలతో పాటు కొంత నగదును ఎత్తుకెళ్లారు. కొండబాల బాబు ఇంట్లో కూడా చోరీకి ప్రయత్నించారు. ఈమేరకు జూపెడకు చెందిన పూజల శ్రీను పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులు విచారణ చేస్తే అసలు విషయం బయటపడే ఉంది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పాల్వంచ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని రాజాపురంకు చెందిన కోరెం సత్యం(45) వ్యవసాయ పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భార్య ఆదిలక్ష్మిని మద్యం కోసం డబ్బులు అడిగాడు. ఆమె ఇవ్వడానికి అంగీకరించలేదు. ఉదయం కూడా మరలా అదే రీతిలో భార్యతో గొడవపడి ఇంటినుంచి బయటకు వెళ్లాడు. అనంతరం బంధువుల ఇంట్లో కార్యాక్రమం కోసం ఆదిలక్ష్మి మణుగూరు వెళ్లింది. మధ్యాహ్న సమయంలో వారి పొలం పక్కన వ్యవసాయ కూలీలు ఆదిలక్ష్మికి ఫోన్ చేసి సత్యం ఒర్రెలో పడి ఉన్నాడని చెప్పారు. దీంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్న ఆదిలక్ష్మి పరిశీలించి చూడగా అప్పటికే సత్యం మృతిచెంది ఉన్నాడు. మనస్తాపానికి గురై మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడా లేక కాలు జారి ఒర్రెలో పడి మృతి చెందాడా అనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ సురేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ...

ఖమ్మం రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న వ్యక్తి సోమవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా, చివ్వెంళ మండలం, ఉర్లుగొండ గ్రామానికి చెందిన వైకుంఠాచారి (44) అనే వ్యక్తి ఉర్లుగొండ నుండి ఆదివారం ద్విచక్రవాహనంపై ఖమ్మం వస్తుండగా మండలపరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని తరుణిహాట్ వద్ద కోతుల గుంపు కొట్టుకుంటు ద్విచక్ర వాహనం కిందకు వచ్చాయి. దీంతో వైకుంఠాచారి సడన్ బ్రేక్ వేయగా ఫుట్‌రెస్ట్ పొట్ట కింద భాగంలో బలంగా గుచ్చుకొని తీవ్ర గాయాలపాలైయ్యాడు. స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

14 కిలోల గంజాయి పట్టివేత



గంజాయి తరలిస్తున్న వ్యక్తులను చూపుతున్న పోలీసులు

ఇల్లెందు టౌన్, 4(ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం అన్నారం వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న 14కిలోల గంజాయిని ఇల్లెందు పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఇల్లెందు సీఐ బత్తుల సత్యానారాయణ తెలిపిన వివరాలు ప్రకారం.. ఒడిసా రాష్ట్రం నుంచి ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. బొజ్జయిగూడెం అన్నారు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనంలో గంజాయి ఉన్నట్లుగా గమనించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 14కిలోల గంజాయి ఉన్నట్లుగుర్తించి స్వాధీనంచేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఒడిసా రాష్టానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రేషన్ షాపు సీజ్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపులో నిల్వ ఉండాల్సిన బియ్యం కంటే తక్కువగా ఉండటాన్ని గుర్తించి రేషన్ షాపును సివిల్ సప్లయాస్ అధికారులు సీజ్ చేశారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు రామవరం పరిధిలో గల రేషన్ షాపు నెం.3031018ను తనిఖీ చేయగా ఉండవలసిన స్టాక్‌లో 19 క్వింటాల రేషన్ బియ్యం తక్కువగా ఉంది. దీంతో ఆ రేషన్ షాపును సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయిస్ డిటీ మహేష్ తెలిపారు.

సారాపై సమరం

- తయారు చేసినా, విక్రయించినా చర్యలు
- రూ. 20వేలు జరిమానా
- అనంతోగు మహిళల తీర్మానం

ఆళ్లపల్లి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): గ్రామంలో సారా తయారు చేసినా, విక్రయించినా ఊరుకునేది లేదని ఆళ్లపల్లి మండలం, అనంతోగు గ్రామంలోని మహిళలు సోమవారం తీర్మానం చేశారు. గతంలో అనంతోగు గ్రామంలోని మహిళలు సుమారు 12 ఏళ్ల క్రితం సారా, లిక్కర్ విక్రయాలను అడ్డుకుని నిలిపివేశారు. ఈ క్రమంలో కొద్ది నెలలుగా గ్రామంలో కొందరు గుడుంబా తయారు చేసి విక్రయించడంతో యువకులు, పెద్దవారు సారాకు బానిసవుతున్నారు. వ్యవసాయ పనులు చేయకపోవడం, కుటుంబంలో ఘర్షలు రావడం, ఆరోగ్యం క్షీణించి మరణించి కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడం లాంటి సమస్యలు అధికం అవుతున్నాయి. దీంతో మహిళలు రెండు రోజుల క్రితం ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, అనంతోగు మాజీ సర్పంచ్ సమ్మక్క సహకారంతో సారా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం అయ్యారు. తీర్మానాన్ని కాదాని సారా అమ్మితే ఆ కుటుంబానికి రూ.20 వేలు జరిమానా, గ్రామ పటెల్, దొర, పెద్దల సమక్షంలో గ్రామ కట్టుబడి నియమాలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. అనంతనం ఆళ్లపల్లి పోలీసుల సమక్షంలో సారా స్థావరాలపై దాడులు చేసి పానకం పారబోశారు. ముందస్తు హెచ్చరికగా తీర్మాన కాపీలు ఇంటింటికి అందజేస్తు, సారాకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలపై మహిళలుఐకమత్యంగా ర్యాలీ నిర్వహించారు.



అనంతోగు గ్రామంలో సమావేశమైన మహిళలు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- ముగిసిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు
- బహుమతులు ప్రదానోత్సవంలో డీవైఎస్‌వో పరంధామరెడ్డి
- బాల, బాలికల టీం చాంపియన్ షిప్ హైదరాబాద్ జిల్లా



బాలుర టీం చాంపియన్ షిప్ సాధించిన హైదరాబాద్ జట్టు

చుంచుపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని భద్రాద్రి జిల్లా డీవైఎస్‌వో పరంధామరెడ్డి క్రీడాకారులకు సూచించారు. సోమవారం భద్రాద్రి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందఖనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్-17 బాల, బాలికల రాష్ట స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల బహుమతులు ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుతో పాటు ఏదైనా క్రీడలను ఎంచుకొని రాణించాలని పేర్కొన్నారు. కఠోర సాధన చేస్తే పతకాలు వాటంతట అవే వస్తాయని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో మరో విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో టీం చాంపియన్ షిప్ వ్యక్తి గత అంశాలలో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టీం చాంపియన్ షిప్ విభాగంలో హైదారాబాద్ బాల, బాలికల జట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచి టీం చాంపియన్‌లుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి, బాల, బాలికల జట్లు నిలిచింది. బాలికల టీం చాంపియన్‌షిప్‌లో తృతీయ స్థానాన్ని ఆతిథ్య ఖమ్మం జట్టు నిలువగా, బాలుర విభాగంలో టీం చాంపియన్ షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది. వ్యక్తిగత బాలుర సింగల్స్ విభాగంలో హైదారాబాద్‌కు చెందిన జతిన్‌దేవ్ (ప్రథమ), తరుణ్(ద్వితీయ) స్థానాలు సాధించారు. తృతీయ స్థానాన్ని రంగారెడ్డికి చెందిన అరూష్‌రెడ్డి సాధించారు. బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో హైదారాబాద్‌కు చెందిన శశిరిత(ప్రథమ), శ్రేష్టారెడ్డి(ద్వితీయ), చైత్రారెడ్డి(తృతీయ) స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నరేష్‌కుమార్, సభ్యులు ప్రేమ్‌కుమార్, స్టెల్లా, వేణు మాధవ్, పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజులా, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన బాల, బాలికల వివరాలు

బాలుర విభాగంలో: హైదారాబాద్‌కు చెందిన జతిన్‌దేవ్, తరుణ్, దేవాన్ష్‌సింగ్, రిషబ్‌సింగ్, రంగారెడ్డికి చెందిన అరూష్‌రెడ్డి ఉన్నాడు. స్టాండ్ బైలుగా కార్తీక్, తేజా(రంగారెడ్డి), పి.జ్వలిత్(ఖమ్మం) ఎంపికయ్యారు.

బాలికల విభాగంలో: హైదారాబాద్‌కు చెందిన డి.సుశ్రీత, సి.శ్రేష్టారెడ్డి, డి.చైత్రారెడ్డి ఎంపికయ్యారు. కరీంనగర్‌కు చెందిన వై.అవనిరెడ్డి, సంగారెడ్డికి చెందిన సిరిచందన ఎంపికయ్యారు. అదేవిధంగా స్టాండ్ బైలుగా ఖమ్మానికి చెందిన నవ్యశ్రీ, ధరణి ఎంపికయ్యారు.

హోటళ్లు, లాడ్జీల తనిఖీ

కొత్తగూడెం లీగల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్‌లో భాగంగా సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి కొత్తగూడెంలోని సూపర్‌బజారు ఏరియాలో ఉన్న రెసిడెన్సియల్ హోటల్స్, లాడ్జీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లైతే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్‌రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.



హోటల్‌లో మహిళతో మాట్లాడుతున్న న్యాయాధికారి భానుమతి

నేడు బీఆర్‌ఎస్ మార్కెట్ సందర్శన

ఖమ్మంటౌన్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పత్తి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం 8గంటలకు ఖమ్మం వ్యవసాయమార్కెట్‌ను బీఆర్‌ఎస్ ప్రతినిధి బృందం సందర్శించనున్నట్లు జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయ ఇన్‌చార్జ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణతో పాటు ఇతర బీఆర్‌ఎస్ బృందం మార్కెట్‌ను సందర్శించి, పత్తి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు.



వీల్‌చైర్‌లో నిఖిల్‌ను తీసుకువెళుతున్న స్నేహితుడు

దివ్యాంగ విద్యార్థికి స్నేహితులే ఊతం

- పదో తరగతి విద్యార్థికి దోస్తుల సహకారం

తల్లాడ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పోలియో కారణంగా కదల్లేని స్థితిలో చక్రాల కుర్చీకి పరిమితమైన దివ్యాంగ విద్యార్థికి స్నేహితులే ఊతమయ్యారు. తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన గొడ్ల నిఖిల్ అనే దివ్యాంగ విద్యార్థి అన్నారుగూడెంలోని జడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. స్వగ్రామమైన బాలపేట నుంచి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నారుగూడెం ఉన్నత పాఠశాలకు ప్రతిరోజూ నిఖిల్ తండ్రి నర్సింహారావు ద్విచక్రవాహనంపై తీసుకువచ్చి చక్రాల కుర్చీపై కూర్చోబెట్టి వెళ్తాడు. పాఠశాలలో మధ్యాహ్నభోజనం తదితర సమయాల్లో ఒకచోట నుంచి మరోచోటకు వెళ్లేందుకు చక్రాల కుర్చీలోనే తీసుకువెళ్తూ నిఖిల్‌కు స్నేహితులు నిత్యం సహకరిస్తున్నారు. 'స్నేహమంటే ఇదేరా'..! అని మిత్రులు నిరూపిస్తున్నారు.

మాట తప్పినందుకే పోరాటం..

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి

కొత్తగూడెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మినిటీచర్ నుంచి మెయిన్‌టీచర్లుగా అప్‌గ్రేడ్ అయి ప్రమోషన్ పొందిన టీచర్ల విషయంలో పూర్తి జీతాలు అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పడం వల్లే పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుంటే సమ్మె చేయటానికి కూడా టీచర్లు, హెల్పర్లు సిద్ధమేనని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె. బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమోషన్ పొందిన అంగన్‌వాడీటీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని, హెల్పర్‌పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్‌పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ అంగన్‌వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమస్యను పరిష్కరించకుండా స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

'పనికి తగ్గ వేతనాలు చెల్లించాలి'



ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

రుద్రంపూర్, (సింగరేణి) నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణంలో పనికి తగిన వేతనాలు చెల్లించాలని బెల్ట్ క్లీనింగ్ సేల్‌పీకింగ్ కాంట్రాక్టు కార్మికులు సోమవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. మధు మాట్లాడుతూ కదులుతున్న బెల్టుపై దుమ్ములో, ధూళిలో నిత్యం ప్రమదాల మధ్య పని చేసుత్ను కార్మికులకు అన్‌స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తూ కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్నారని ఆవేదన వయక్తం చేశారు. అనంతరం సింగరేణి ఎజీఎం (పర్సనల్) అజయ్, సివిల్ డీజీఎం సతీష్‌కు వినతిపత్రం ఇచ్చి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. బ్రహ్మాచారి, కార్యదర్శి డి. వీరన్న పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్లు ఇవే..

బోనకల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలను పూర్తి చేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో హన్మకొండలో జరుగనున్న 70వ సీనియర్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా జట్లు పాల్గొనున్నాయి. జిల్లా పురుషుల జట్టుకు బి. గోపి, డి. ఉపేంద్ర, సిహెచ్ శశిధర్, వి. వెంకటస్వామి, ఎన్. ఉపేంద్ర, ఎ. వపన్ కళ్యాణ్, ఆర్. మజ్ను, బి. శ్రీకాంత్, పి. ప్రశాంత్, ఆర్. రాకేష్, కె. నాగబాబులు ఎంపికయ్యారు. జిల్లా మహిళా జట్టుకు బి. సహస్ర, కె. మధులత, పి. శ్రీ హర్షిణీ, కె. జస్వతి, సిహెచ్ శశికళ, కె. నవ్య, కె. ఊహిత, ఎం. కీర్తి, టి కళ్యాణి,, పి. లక్ష్మీదీపిక, ఎం. ఊహ, టి. అర్చన ఎంపిక కాబడ్డారు. ఎంపికైన క్రీడాకారులలో ఎక్కువ మంది బోనకల్‌కు చెందిన వారే కావడం విశేషం. జిల్లా జట్ల ఎంపికలకు పరిశీలకుడిగా టి. శేషగిరి, కోచ్ అమరేసి లింగయ్య, బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రగ్బీ, అథ్లెటిక్స్ జట్లు..

ఖమ్మం స్పోర్ట్స్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్- 14, 17 బాల, బాలికల రగ్బీ, అథ్లెటిక్స్ జట్లను సోమవారం నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేశారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 360 మంది విద్యార్థులు హాజరైనారని జిల్లా ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ నర్సింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికలను పీడీలు సుధాకర్, క్రిష్ణయ్య, సైదేశ్వరరావు, రవికుమార్, ముజాహిద్, నవీద్, శివ, వెంకటేశ్వర్లు తదితరులు సమీక్షించారు.

కేయూ అథ్లెటిక్స్‌లో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని సర్ధార్ పటేల్‌స్టేడియంలో ఈ నెల 2, 3 తేదీల్లో జరిగిన కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్థులు పలు విభాగాల్లో రెండు బంగారు, ఒక రజత పతకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటరు, 1500 మీటర్ల పరుగు పందెం రెండు విభాగాల్లో బంగారు పతకం సాధించగా, బికాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్‌కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధంచినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయిం పాషా తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంసంక్షేమవిభాగం,నవంబరు4(ఆంధ్రజ్యోతి): ఖమ్మంలోని వైరా రోడ్డులోని విజయ డైరీ సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రం మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు విద్యుత్ కోత ఉంటుందని అధికారులు ప్రకటించారు. పోలీసు కాలనీ, వరదయ్య నగర్, సుడా చైర్మన్ బజార్‌లకు విద్యుత్ ఆటంకం ఏర్పాడుతుందని ప్రకటించారు. గాంధీచౌక్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని మోతినగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. పీఎస్ఆర్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ రోడ్డు, మోతినగర్, పీసీకేతోట, త్రీటౌన్ పోలీసుస్టేషన్, గాంధీనగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.

షరతుల్లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

ఖమ్మంమార్కెట్, నవంబరు24 (ఆంధ్రజ్యోతి):షరతుల్లేకుండా పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం నాయకులు సోమవారం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఈనామ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అరకొరగా దిగుబడి వచ్చిన పత్తిని నిబంధనల పేర కొర్రీలు పెడుతూ సీసీఐ కేంద్రాలలో కొనుగోలు చేయట్లేదని, ఇదేఅదునుగా ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు అందినకాడికి రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ రైతు సంఘం రాష్ట్రనాయకులు గుర్రం అచ్చయ్య, జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, సెక్రెటరీ ఆవుల వెంకటేశ్వర్లు పలువురు నాయకులు ఉన్నారు.

20ఏళ్ల చెత్తను శుద్ధి చేసి బయోమైనింగ్

మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మంసంక్షేమవిభాగం, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): 20ఏళ్లగా ఖమ్మంలోని చెత్తను ఒకేప్రాంతంలోకి తరలించి ఉంచిన డంపింగ్‌యార్డును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డులో బయోమైనింగ్ నిర్వహించి వనాలనుపెంచి రాష్ట్రంలోనే మోడల్ డంపింగ్ యార్డుగా రూపుదిద్దుకుంటుందని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం డంపింగ్‌యార్డును మేయర్ తనిఖీ చేశారు. బయోమైనింగ్ విధానం, పరిశుభ్రపరిచిన ప్రాంతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఇప్పటికే బయోమైనింగ్ ద్వారా 7ఎకరాలను శుద్ధి చేశామని 10వేల మొక్కలనునాటే పనులు ప్రారంభించామన్నారు. నగరంలోకి కోతులు బెడద తగ్గించేందుకు డంపింగ్‌యార్డులో పొగడ, నేరేడు, మామిడి, జామ, ఇతర పండ్ల మొక్కలను నాటుతున్నామన్నారు. 1వ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఎన్విరాన్‌మెంట్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిక్షణ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఖమ్మంఖానాపురంహవేలి నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టేకులపల్లి లోగా మహిళాప్రాంగణంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(మల్టీపర్పస్ హెల్త్ వర్కర్), ఏఎన్ఎం శిక్షణ దరఖాస్తుల గడువును ఈనెల 16 వరకు పొడిగించినట్లు ప్రాంగణం అధికారి వేల్పుల విజేత సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసి, 17 సంవత్సరాలు పూర్తైన మహిళా అభ్యర్థులు ఈనెల 16లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందించాలని తెలిపారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మంకలెక్టరేట్, నవంబరు4(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్,పి. శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను కలెక్టర్‌కు అందచేశారు. ఆయా శాఖల వారీగా వాటిని పరిష్కారం కోసం కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, డీఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, కారుమంచి శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో కళావతిబాయి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని.. రైతులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో ధాన్యం కొనుగోలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీనెంబర్ ప్రదర్శించాలన్నారు.

ప్రతీ ఫిర్యాదుకు రశీదు ఇవ్వాలి

- ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- పబ్లిక్ హెల్త్ అధికారి రంజిత్ గైరాజరుపై అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ ఆగ్రహం
- కేఎంసీలో ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదులు వెల్లువ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న శ్రీజ

ఖమ్మంసంక్షేమవిభాగం, నవబంరు4 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే ప్రతీ ఫిర్యాదుకు సంబంధిత అధికారులు రశీదులు అందించి వారంలోపుగా సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించారు. కేఎంసీ పబ్లిక్‌హెల్త్ అధికారి రంజిత్ ఖమ్మంలో నిర్వహించిన మంత్రి పొంగులేటి శంకుస్థాపన కార్యక్రమానికి రాలేదని, ప్రజావాణికి హాజరు కాలేదని కిందిస్థాయి అధికారిని ప్రశ్నించారు. మెప్మా పీడీ గైర్హాజరుపై వెంటనే ఫోన్ చేసి ఎక్కడ విధుల్లో ఉన్నారో తెలుసుకున్నారు. ప్రజావాణికి అన్నివిభాగాల అధికారులు హాజరై అవసరమైతే ఫిర్యాదుదారులకు తక్షణ సమస్య పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తాము విధులు నిర్వహించే ప్రాంతాల్లోనే బాధ్యతలు కేటాయించాలని ఖమ్మం నగరంలోని అంగన్వాడీ ఉద్యోగులు సీఐటీయూ నాయకులతో వచ్చి కోరారు. ప్రజావాణిలో అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫి ఉల్లా, ఆర్వో శ్రీనివాసరావు, డీసీపీ వికాస్, ఏసీపీ వసుందర, ఎకౌంట్స్ అధికారి శ్రీశైలం, ఈఈ కృష్ణలాల్ పాల్గొన్నారు.

చర్చనీయాంశంగా ఉద్యోగి తీరు

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఓ ఉద్యోగి తీరు చర్చనీయాంశంగా మారింది. తన కంటే పై స్థాయి అధికారిని పేరు పెట్టి పిలవటం, పక్కన ఉన్న అధికారులతో మాట్లాడే విధానంలో నాలుక మడత పడటం, అధికారులు అడగకుండానే సంబంధం లేని విషయాలపై స్పందించటంతో ఆ ఉద్యోగి తీరును దరఖాస్తుదారులు నవ్వుకున్నారు.

20లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు
- నాలుగు దశల్లో లబ్ధిదారులకు రూ.5లక్షల పంపిణీ
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 59వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంసంక్షేమవిభాగం, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): రాబోయే నాలుగేళ్లల్లో రాష్ట్రంలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని, అర్హత కలిగిన వారందరికీ ఇళ్ల నిర్మాణం చేసి ఇస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని 59వ డివిజన్‌లో సీసీ కాల్వ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. నాలుగు దశల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.5లక్షలు పంపిణీ చేస్తామన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో గత ప్రభుత్వాలు నిరుపేదలకు కనీసం గూడు ఏర్పాటు చేయలేక పోయాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆనాటి ప్రభుత్వాలు రెండు పడకల ఇళ్లు పేరు చెప్పి ఊరించాయని కానీ ఎక్కడ నిర్మాణం చేసి పేదలకు ఇవ్వలేదని ఆరోపించారు. గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో సౌకర్యవంతమైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలోకి వస్తాయని వివరించారు. పునాదుల సమయంలో రూ.1లక్ష, లెంటల్ లెవల్ రూ.1.25 లక్షలు, స్లాబ్‌లెవల్‌లో రూ.75వేలు, గృహప్రవేశానికి రూ.1లక్ష అందించేందుకు కార్యాచరణ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారిక కార్యక్రమానికి ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ అధికారి రంజిత్ గైరాజరు కావటంతో మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఎందుకు హాజరు కావటం లేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజను మంత్రి వివరణ కోరారు. ఆర్డీవో నర్సింహారావు, ఈఈ కృష్ణలాల్, డీఈ మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాల్లో ప్రైవేటు దందా

- 12శాతం తేమ ఉంటే కొనుగోలు చేయని అధికారులు
- తక్కువ ధరకే వ్యాపారులకు విక్రయిస్తున్న రైతులు

ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): సీసీఐ కేంద్రాల్లో ప్రైవేటు దందా నడుస్తోంది. రైతులు తెచ్చిన పత్తి తేమ శాతంఎక్కువ ఉందని సాకులు చూపుతున్నారు. ఇదేఅదునుగా ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలం, గుర్రాలపాడు పరిధిలో జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేశారు. సీసీఐ కేంద్రానికి కొందరు రైతులు పత్తి విక్రయించుకునేందుకు సోమవారం తీసుకువచ్చారు. కామేపల్లి మండలం, శ్రీరాంనగర్ తండాకు చెందిన సురేష్ అనే రైతు తెచ్చిన 20 క్వింటాళ పత్తికి 19 శాతం తేమ ఉందని ఆరబెట్టుకుని తీసుకువస్తేనే కొనుగోలు చేస్తామని చెప్పారు. వెళ్లి వచ్చేందుకు ఆటో కిరాయిలు భరించలేక ప్రైవేటు వ్యాపారికి రూ.6,400 చొప్పున అమ్ముకున్నాడు. ఇలా అధికారుల తీరుతో ప్రైవేటు దందా నడుస్తోంది.

పత్తి రైతులకు తప్పని తిప్పలు

తిరుమలాయపాలెం: ఈ ఏడాది పత్తి సాగు చేసిన రైతులకు నిరాశ మిగిలింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేసిన రైతులకు అధికవర్షాలు, చీడపీడలతో ఆశించినస్థాయిలో దిగుబడి రాలేదు. అలాగే భారీవర్షాలతో పూత,కాత రాలి దిగుబడి తగ్గింది. కనీసం ఎకరానికి 4క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితిలేదు. పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తమ పంట తీసుకొస్తే సీసీఐ పెట్టే నిబంధనలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పాతర్లపాడు స్టేజీ వద్ద భాగ్యలక్ష్మి కాటన్‌మిల్లులో ప్రభుత్వం గతనెల 29న ప్రారంభించింది. రెండురోజులపాటు సీసీఐ అధికారులు సుమారు 700క్వింటాళ్లు మాత్రం కొనుగోలు చేశారు. వరుసగా మార్కెట్‌కు సెలవులు రావడంతో సోమవారం రైతులు పత్తిని అమ్ముకునేందుకు తెచ్చారు. సీసీఐ కొనుగోలు ద్వారా పత్తిని అమ్ముకుందామంటే తేమశాతం పేరుతో రైతులను దగా చేస్తున్నారు. 12శాతం తేమవస్తేనే పత్తికి మద్దతు ధరన ఇస్తామంటున్న సీసీఐ 12 శాతం రావాలంటే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో వచ్చే పరిస్థితిలేదు. రైతులు పంటను దాచుకోలేక, అమ్ముకోలేక ఇబ్బందులుపడుతున్నారు. రైతులు పంటను దాచుకోలేక రూ.5 నుంచి 6వేల వరకు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలో ఈ ఏడాది సుమారు 14 వేల ఎకరాల్లో పత్తి పంట సాగుచేశారు. రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదు. అకాలవర్షాలతో పంట పూర్తిగా పాడైపోయింది. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర ఇస్తామని ప్రకటించినప్పటికి అందుకు భిన్నంగా రైతులనుంచి కొనుగోలు చేయడంలేదు.

పత్తికి రూ.10వేలు మద్దతు ధర ప్రకటించాలి



నూకల రంగారెడ్డి, జూపెడ

ఈ ఏడాది పత్తి పంట సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం కలిగింది. అకాలవర్షాలతో పంట దిగుబడి రాలేదు. క్వింటాకు రూ.10వేలు మద్దతు ధర ఇవ్వాలి. సీసీఐ విధించిన నిబంధనలు సడలించాలి. రైతులకు మేలు జరుగుతుంది.

ప్రైవేటు వ్యాపారికే అమ్ముకున్నా..



సురేష్ రైతు, కామేపల్లి మండలం

మా తండా నుంచి 20 క్వింటాళ్ల పత్తిని ఆటోలో తీసుకువస్తే ఇక్కడ తేమ శాతం 19 ఉందని కొనుగోలు చేయలేదు. ఓ వ్యాపారి వచ్చి రూ.6,400 చొప్పన కొంటానని చెప్పగా అతనికే అమ్ముకున్నా. పది ఎకరాల్లో పత్తి సాగుచేయగా మొదటిసారి తీసిన పత్తి 20 క్వింటాలు అయింది. అనుకున్న ధరలు రాకపోవడంతో పెట్టుబడులకు కూడా రాని పరిస్థితి ఉంది.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

- కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి

నేలకొండపల్లి, నవంబరు4(ఆంధ్రజ్యోతి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, కిసాన్‌మోర్చా జాతీయ కమిటీ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూధనరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ విమర్శించారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పరిశీలన కోసం నేలకొండపల్లి వచ్చిన మధుసూధనరెడ్డి కొత్తకొత్తూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు బీజేపీకి ఆదరణపెరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను చూసిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గుతున్నారన్నారు. జిల్లాలో ముఖ్యంగా నేలకొండపల్లి మండలంలో బీజేపీ సభ్యత్వం ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదవు అవుతుందన్నారు. ఈ సమావేశంలో భవనాశి దుర్గారావు, నున్నా రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా నాయకుడు మన్నె కృష్ణారావు, మైనార్టీసెల్ రాష్ట్ర నాయకుడు షేక్.షర్ఫుద్దీన్ నాయకులు గిరి, దివాకర్, సతీష్, హర్ష, గోపి తదితరులు పాల్గొన్నారు.

వేపకుంట్లలో సంస్మరణ సభ


రఘునాథపాలెం,నవంబరు4(ఆంధ్రజ్యోతి): సోమవారం వేపకుంట్ల మాస్‌లైన్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు.ప్రజలకోసం ప్రాణాలను త్యాగం చేసి చరిత్రలో అమరవీరులుగా నిలిచారని వారిని గుర్తించేందుకు సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ ఆధ్వర్యంలో సభలు నిర్వహిస్తున్నామని మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, ఆవుల మంగతాయి పేర్కొన్నారు. మేక రామానాథం, బాబు, కృష్ణ, మేక పిచ్చయ్య, బాలిన వెంకటేశ్వర్లు, మేక రామయ్య, పురుషోత్తం, నీన్, శ్రీను, కళావతి పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేపై శిక్షణ

ఖమ్మంఖానాపురంహవేలి నవంబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సమగ్ర ఇంటింటి సర్వేకు సంబందించి సూపర్‌వైజర్లకు, ఎన్యూమరేటర్‌లకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈఓ బొగ్గుల నాగమణి, డీఈవో సోమశేఖర శర్మ హాజరయ్యారు. సర్వే విధానాన్ని వివరించారు. మెత్తం 400 మందికి శిక్షణకు సంబందించిన వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్, రఘునాథపాలెం ఎంపీడీఓ వి.అశోక్‌కుమార్, మునిపల్ కార్పొరేషన్ ఆర్‌లు జ్యోతి, రామారావు, ఖమ్మం అర్బన్ ఎంఈవో శైలజ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు అంగన్వాడీల విముఖత

- మెప్మా పరిధిలోని 400 మంది మహిళ సంఘాల సభ్యులకు శిక్షణ
- అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ కార్యాచరణ



సర్వే బృందాలకు అందజేసిన మ్యాప్‌లు

ఖమ్మంసంక్షేమ విభాగం,నవంబరు4(ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేసేందుకు ఖమ్మం నగర పాలక సంస్థలోను వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే 800 మంది ఉద్యోగులు సర్వేపై శిక్షణ ఇచ్చారు. అయితే ఖమ్మం నగరంలోని అంగన్వాడీ ఉద్యోగులు మాత్రం తమకు సర్వే బాధ్యతలు కేటాయించిన ప్రాంతాలో 2నుంచి 4కిలోమీటర్లు ఉంటున్నాయని, తాము బాధ్యతలు నిర్వహించే ప్రాంతాల్లోనే విధులు కేటాయించాలని కొందరు ఇన్‌చార్జ్ కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజకు విన్నవించారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు. ఖమ్మం నగర పాలక సంస్థ మెప్మా పరిధిలోని విద్యావంతులైన 400మంది మహిళ సంఘాల సభ్యులను గుర్తించారు. వీరికి సర్వేపై శిక్షణ ఇచ్చి సర్వేకు ఎటువంటి ఆటంకాలు రాకుండా కార్యాచరణ చేశారు. వీరిపై పర్యవేక్షణకు 163 మంది ఆర్పీలు, నలుగురు సీవోలకు బాధ్యతలను కేటాయించారు.

ప్రాంతాల వారీగా గుగూల్ మ్యాప్‌లు

సర్వేకు వెళ్లే బృందాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేఎంసీలోని పట్టణ ప్రణాళిక అధికారులు 965 ఎన్యూమరేటరీ బృందాలకు హద్దులతో కూడిన నివాసాల గుగూల్ ఫొటోలను ప్రింట్ తీయించారు. ఆయా బృందాలకు అందజేస్తున్నారు.

కేఎంసీలో కౌంటర్లు ఏర్పాటు

సర్వే బృందాల వారీగా బిల్‌కలెక్టర్లుకు కేటాయించిన డివిజన్లతో ఖమ్మం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగంలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రతీ బిల్ కలెక్టర్‌కు కౌంటర్‌ను కేటాయించారు. విధులు కేటాయించిన ఉద్యోగులకు ఫోన్లు చేసి వారికి సమాచారం ఇవ్వటం, తర్వాత కార్యాలయంలోని కౌంటర్లకు పిలిపించి వారికి సర్వే మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్నారు. సమగ్ర ఇంటింటి సర్వేపై భక్తరామదాసు కళాక్షేత్రంలో 500 మంది ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

కార్మికుడికి ఆర్థిక సాయం

ఖమ్మంమార్కెట్,నవంబరు4(ఆంధ్రజ్యోతి): ఆటో ప్రమాదంలో గాయపడ్డ ప్రధాన కూరగాయల మార్కెట్ హమాలీ దాసరి ఐలయ్యకు రాపర్తినగర్ ప్రధాన కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షుడు వై.విక్రమ్ ఆధ్వర్యంలో తోటి కార్మికులు రూ.10వేలు అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వెళ్లి కార్మికుడిని వారు పరామర్శించారు. ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు గొడుగు సైదులు, సెక్రెటరీ సీతయ్య, నాయకులు బీరప్ప, వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ శ్రీను, నర్సింహరావు తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఖమ్మంరూరల్, నవంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన నోసిన ముత్తమ్మకు మంజూరైన రూ.40 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, రంజాన్, వెంకన్న, బాబు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో కథాంతరంగం

ఖమ్మం సాంస్కృతికం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంఈస్థటిక్స్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 14, 15 తేదీల్లో ఖమ్మంలోని సెడార్ వాలీ స్కూల్‌లో కథాంతరంగం పేరిట కథాచర్చా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రవి మారుత్ ఒక ప్రకటనలోతెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాతికమంది కథారచయతలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపిక చేసిన పది క్లాసిక్ కథలపై చర్చిస్తారని తెలిపారు. ఈస్థటిక్స్ సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవ సభలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్

కారేపల్లి, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): ఆడబిడ్డలకు అందిస్తున్న కల్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటివి వ రంలాంటివని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సో మవారం ఏడుగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 35మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపి ణీ చేశారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేందుకే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

» ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, కోరం కనకయ్య



సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, కోరం కనకయ్య

కారేపల్లి, నవంబరు4(ఆంధ్రజ్యోతి): పత్తి రైతులకు గిట్టుబాటు ధరతో కల్పించడంతో పాటు వారికి మేలు చేసేందుకే సీసీఐ కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైరా, ఇల్లెందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్యలు అన్నారు. సోమవారం మం డల కేంద్రంలో శ్రీలక్ష్మీ ప్రియ కొటెక్స్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయశాఖ అధి కారులు, సీసీఐ అధికారులు పత్తి రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని, ధరతో పాటుగా క్వింటాకు రూ.500మద్దతు ధర చెల్లిం చాలన్నారు. తేమశాతం పేరుతోతో ఇబ్బంది లకు గురిచేయవద్దన్నారు. గత ప్రభుత్వం రైతు లను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. పత్తి కొనుగోళ్లతోపాటు వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రాజు చేస్తామని అన్నారని, ఆమాటను నిలబెట్టుకుం టామన్నారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. మండల కేంద్రాలలో పత్తి కొను గోలు చేసే కౌంటర్లపై అధికారులు చర్యలు తీ సుకోవాలన్నారు. ఈసందర్భంగా సీసీఐ కేం ద్రా నికి పత్తి తీసుకవచ్చిన రైతును ఎమ్మెల్యేలు శాలువతో సన్మానించారు. అనంతరం పత్తి కాం టాను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఇల్లెం దు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాం బాబు, వైస్ చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ, బిసుచిత్ర, కార్య దర్శి నరేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రప్రకాష్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమూర్తి, పగడాల మంజుల, ఇమ్మడి తిరుప తిరావు, జిన్నింగ్ మిల్లు అధినేత ఎస్.కోటేశ్వర రావు, డైరెక్టర్ రాహుల్ రైతులు పాల్గొన్నారు.

పత్తిని అమ్ముకునేదెలా..

» నామమాత్రంగా సీసీఐ కేంద్రాలు » తేమపేరుతో తిరస్కరిస్తున్న నిర్వాహకులు

ఏన్కూర్‌లో దళారులదే రాజ్యం

ఏన్కూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు మార్కెట్ యార్డు పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో గ్రామా ల్లో దళారులు రాజ్యమేలుతున్నారు. మార్కెట్‌లో ట్రేడర్లు అరకొరగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో మధ్య దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసగిస్తున్నారు. మార్కెట్ పరిధిలో 20మంది ట్రేడర్లు పత్తి కొను గోలు చేస్తున్నారు. మార్కెట్‌యార్డులో అక్టోబరు 14నుంచి నేటివరకు సుమారు 13వేల క్వింటాళ్ల కొనుగోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డు లో క్వింటాపత్తి రూ.5500 నుండి 6,500ల వరకు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోనే ఖమ్మం తర్వాత రెండో అతిపెద్ద రెగ్యులేటెడ్ మార్కెట్ యార్డు. ఈ ఏడాది మార్కెట్ ఆదాయ లక్ష్యం రూ.4.87 కోట్లు. జిల్లాలోనే ఏన్కూరు, జూలూరు పాడు మండలాల్లో పత్తి పంటను అత్యధికంగా పండిస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పం దించి మధ్య దళారు లను అరికట్టి సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలని రైతులు కోరుతున్నారు.

తల్లాడలో మందకొడిగా కొనుగోళ్లు

తల్లాడ, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి): తల్లాడలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్లు మందకొడిగా జరుగుతున్నాయి. గత నెల 28న తల్లాడలోని స్టేపుల్ రీచ్ జిన్నింగ్‌మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. మూడురోజుల్లో కేవలం 105క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. గత కొన్నిరోజుల నుంచి వరుసగా ప్రతిరోజూ వర్షం కురుస్తుండటంతో పత్తి తడవడం వల్ల 18నుంచి 20శాతం మేరకు తేమ వస్తుంది. తేమశాతం ఎక్కువగా ఉండటంతో బయ్యర్ పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రానికి రాకుండానే ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని విక్రయిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారులు రైతులకు పత్తి క్వింటాకు రూ.5,500నుంచి రూ.5,900వరకు ధర చెల్లిస్తు న్నారు. దీంతో ప్రభు త్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులు పొందలేకపోతున్నారు.



ఏన్కూరు మార్కెట్ యార్డులో కొనుగోలు చేసిన పత్తి

ముదిగొండలో తప్పని తిప్పలు

ముదిగొండ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిపంటను అమ్ముకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వేలల్లో పెట్టుబడి పెట్టి పంట సాగుచేస్తే చేతికి వచ్చే సమయానికి వర్షాలు, వరదలతో పత్తి పంటకు నష్టం జరిగింది. పండిన కొద్దిపంటను చేలో నుంచి బయటకు తెచ్చేందుకు కూలీల కొరతకు తోడు సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్ముకునేందుకు వర్షా లకు తేమశాతంతో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని సువర్ణాపురం వద్ద ఓ జిన్నింగ్‌మిల్లులో నేలకొండపల్లి మా ర్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగో లు కేంద్రాన్ని వారం రోజుల క్రితం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు పలు గ్రామాల నుంచి 128మంది రైతులు పత్తిని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా పత్తిలో తేమ 12శాతం వచ్చిన 40మంది రైతుల నుం చి 571 క్వింటాళ్ల పత్తిని మాత్రమే అధికా రులు కొనుగోలు చేశారు. 88మంది రైతుల పత్తిలో 18, 20శాతం వచ్చిందని సీసీ ఐ అధి కారులు తిరస్కరించడంతో తెచ్చిన పత్తిని రైతులు తిరిగి ఇంటికి తీసుకువెళ్తున్నట్లు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం తేమశాతం చూడకుండా పత్తిని కొను గోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

నిబంధనలతో రైతులకు నష్టం

• ఐనాల రామలింగేశ్వరరావు, మల్లవరం

సీసీఐ 12శాతంలోపు తేమ ఉన్నట్లయితేనే కొను గోలు చేస్తామనే నిబంధనల వల్ల పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొంద లేకపోతున్నారు. అధిక వర్షాల వల్ల పత్తి దిగుబ డులు గణనీయంగా తగ్గింది. పత్తిని ఆరబెట్టే విష యంలో అధికారులు రైతులకు అవగాహన కల్పిం చి సీసీఐ ద్వారానే పత్తిని కొనుగోలు చేయాలి.



ఇంట్లో ఉన్న పత్తిని చూపిస్తున్న రైతు రామకృష్ణ

మధిరలో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించారు.. కొనుగోళ్లు మరిచారు

మధిరరూరల్, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి): మధిర మండలంలో గతనెల 29వతే దీన మాటూరు మంజిత్ జిన్నింగ్ మిల్లులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే దెందుకూరు, ఇల్లెందు లపాడు జిన్నింగ్ మిల్లుల వద్ద కూడా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా సీసీఐ ద్వారా పత్తిని తీసుకోకపోవ డంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తి క్వింటాకు రూ.7,521గా నిర్ణయించారు. పత్తి కొనుగోలు కేంద్రం ప్రారం భించారు కావున తమ పత్తిని సీసీఐ ద్వారా అమ్ముకోవచ్చని రైతులు ఆశపడ్డారు. ఆ ఆశలు అడియాశలయ్యాయి. బయట మార్కెట్లో రూ.5,600మించి కొనడం లేదని రైతులు వాపోతున్నారు.

పత్తి కొనుగోళ్లు జరపడం లేదని నిరసన

మధిరరూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ఇంతవ రకు కొనుగోళ్లు జరపడం లేదని ఆరోపిస్తూ సీపీఎం నాయకులు సోమవారం మధిర మండ లం మాటూరు వద్దగల మంజిత్ కాటన్ జిన్నిం గ్ మిల్లు సీసీఐ పత్తి కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్య తిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాం బాబు మాట్లాడుతూ వారం రోజుల క్రితం సీసీ ఐ కేంద్రాలు తెరుస్తున్నట్లు అట్టహాసంగా ప్రకట నలు ఇచ్చి ఫొటోలు దిగారని, వారం రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ఎందుకు జరపడం లేద ని ప్రశ్నించారు. సీసీఐ ద్వారా కొనుగోళ్లు లేకపో వడంతో గ్రామాల్లో దళారుల రాజ్యం నడుస్తుం దన్నారు. కార్యక్రమంలో మందా సైదులు, శీలం నర్సింహారావు, పాపినేని రాంనర్సయ్య, మద్దాల ప్రభాకర్, మురళీ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

● ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అర్హు లైన పేదలకు ఇందిరమ్మ గృహాలను అందిస్తా మని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అ న్నారు. మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామం లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగ మయి ప్రసంగిస్తూ రైతుల కోసం ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల గ్రామంలో ప్రభు త్వం తరుపున చేపట్టిన ఇంటింటా జాబితా సర్వేను కూడ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యమంలో ఆర్డీఓ రాంజేంద్రగౌడ్, ఏఎంసి చైర్మన్ బాగం నీరజాచౌదరి, తహసీల్దార్ సాం బశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రూప, సీడీపీవో నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పలు కుటుంబాలను పరామర్శించిన మువ్వా

కల్లూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) మండ లంలోని లింగాల గ్రామంలో సోమవారం తెలం గాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు పలు కుటుంబా లను పరామర్శించారు. లింగాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమంతు వెంకటనర సయ్య తీవ్రమైన అనారోగ్యానికి గురి కాగా ఆయనను పరామర్శించి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మృతి చెందిన పోలేటి శివ కుటుంబ సభ్యులను పరామర్శి చారు. శివ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుర్పించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ యువనాయ కుడు గణేష్ చౌదిరికి ఇటీవల కొనుగోలు చేసిన మహింద్ర తార్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవర పల్లి వెంకటేశ్వరరావు, మట్టూరి జనార్ధన్‌రావు, మద్దినేని లోకేశ్వరరావు, శ్రీను, గోపాలరావు, తాళ్ల వెంకటేశ్వరరావు, యేపూరి సాంబ, మేకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం కలిగి ఉండాలి: మంత్రి పొంగులేటి



నారాయణపురం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి

కల్లూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రా మంలో కార్తీక మాసం తొలి సోమవారం సంద ర్భంగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముం దు తన స్వగ్రామమైన జిల్లాలోని పలు ప్రాం తాల నుంచి తరలి వచ్చిన ప్రజలు పలు రకాల సమస్యలపై వినతులు సమర్పించారు. అనం తరం తమ సమస్యలను పరిష్కారించాలని హెచ్- 82 టీజీ జెన్‌కో కేటీపీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టిజన్లు వినతి పత్రం అం దించా రు.తమ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని హెచ్-82 సంఘం నాయకులు ఆవుల కృష్ణారెడ్డి వెంపటి అనిల్ కుమార్‌లు తెలిపారు, నారాయణపురంలో మంత్రి పొంగులే టితో పాటు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవల ప్‌మెంట్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మట్టూరి జనార్థన్ తదితరులు పాల్గొ న్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

వేంసూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన పలువురికి డీఎస్సీ 2024లో ఉపా ధ్యాయ ఉద్యోగాలు సాధించినందుకు సోమ వారం స్థానిక జడ్పీఉన్నత పాఠశాలలో ప్రధా నోపాధ్యాయుడు శ్రీనివాసరావు అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సుధా కర్‌రెడ్డి, పాఠశాల సంక్షేమ కమిటీ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, పాఠ శాల సిబ్బంది భాస్కర్‌రావు, రెహ్మాన్, శ్రీనివా సరావు, శివ, లలిత, అనిత పాల్గొన్నారు.

'ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి'

బోనకల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఇం టింటి గుర్తింపు సర్వే స్టిక్కరింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో ఆర్. రమాదేవి, ఎంఈవో దామాల పుల్లయ్య లు సూచించారు. మండలంలోని ఆళ్లపాడు, రాయనపేట తదితర గ్రామాలలో కొనసాగు తున్న ఇంటింటి సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమా న్ని సోమవారం వారు పరిశీలించారు. బ్లాకు ల వారీగా ఎన్యుమరేటర్లకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి వారి యజమాని వివరాలను సేక రించి, స్టిక్కరింగ్ వేస్తున్న తీరును పర్యవేక్షిం చారు. అన్ని ఇళ్లను సర్వేలో ఉండేలా చూసు కోవడంతో పాటు వివరాలను జాగ్రత్తగా న మోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యురేటర్లు తదితరులు పాల్గొన్నారు.

'విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి'

వైరా, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మొక్క జొన్న విత్తనాల ఎంపికలో రైతులు జాగ్ర త్తలు తీసుకోవాలని ఏవో మయాన్ మంజూ ఖాన్ స్పష్టం చేశారు. వైరా మునిసిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో సోమ వారం విత్తన మొక్కజొన్న సాగుచేసే రైతు లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎట్టిపరిస్థితు ల్లోనూ విత్తన కంపెనీ అగ్రిమెంట్ లేకుండా రైతులు విత్తన మొక్కజొన్న సాగుచేయవద్ద ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజేష్, రైతులు గొల్లపూడి హరినాథ్, కొల్లి శ్రీ నివాసరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రతి రైతు కెపాసిటర్ వినియోగించాలి

ముదిగొండ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బావుల వద్ద ప్రతిరైతు విద్యుత్ మోటర్‌కు తప్పనిసరిగా కెపాసిటర్ వినియో గించాలని విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని మేడేపల్లి గ్రామంలో విద్యుత్ వినియోగంపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కెపాసిటర్ వాడటం వల్ల విద్యుత్ మోటర్‌పై ప్రభావం పడకుండా కంట్రోల్ చేస్తుందన్నారు. కార్యక్ర మంలో లైన్‌మెన్ వెంకటేశ్వరరావు, రైతులు సామినేని హరిప్రసాద్, రమేష్, ఉపేందర్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

బీబీసీపై డ్రాపునకు మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

బోనకల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముష్టికుంట్ల గ్రామ సమీపం లోని బీబీసీ డ్రాపునకు మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఎన్ఎస్పీ కార్యాలయం ఎదుట రైతు లు, రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మూడవ రైల్వే పనులు జరుగు తున్న క్రమంలో ఈ మార్గంలో ఉన్న కెనాల్ పై డ్రాపును తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా డ్రాపును తొలగించడం వలన 800 ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింద న్నారు. ఏడాది కాలంగా ఎన్ఎస్పీ అధికా రుల విన్నవిస్తున్నా వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం అధికారుల కు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాన్‌మీయా, దుబా శ్రీని వాసరావు, దొప్ప ప్రసాద్, పవన్, ముస్తా ఫా, ఖాసీం, చాంద్‌పాషా పాల్గొన్నారు.

కోడిగుడ్ల బిల్, మెస్ చార్జీలు చెల్లించాలని వినతి

సత్తుపల్లిరూరల్, నవంబరు4(ఆంధ్ర జ్యోతి): గతేనెల వరకు రావాల్సిన కోడిగుడ్ల బిల్లులు, 9,10వ తరగతుల మెస్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం డీఈవో సో మశేఖరశర్మను ఖమ్మంలో కలిసి వినతిప త్రం అందజేశారు. గవర్నర్ ఇచ్చే రూ.2వేల గౌరవ వేతనం, అల్పాహార బిల్లులు 14నెల లుగా పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. ఇటీవల ప్రభుత్వం వసతి గృహ విద్యార్థుల కు మెస్ చార్జీలు పెంచిందని, వంటపాత్ర లు, గ్యాస్‌స్టౌవ్‌లు కొనుగోలు చేసేందుకు బడ్జెట్ విడుదల చేయాలని వినతపత్రంలో పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూ రి రామకృష్ణ, టీ.రామారావు, కార్మికులు మ హదేవ లక్ష్మి, ఎస్‌కే.రహీమున్నీసా, పూచి సీత, సత్యవతి, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, నర్స మ్మ, చిట్టెమ్మ, కనకమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

మధిరరూరల్/ఎర్రుపాలెం, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): గురు కులాల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు సోమవారం మండలంలోని కృష్ణాపురం వద్ద గల బీసీ గురుకుల పాఠశాలలో, ఎర్రుపాలెం మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మెస్ చార్జీల పెంపుపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న గురకుల విద్యార్థులు

చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మధిరరూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మధిర మండలం చిలుకూరు గ్రామంలో స హకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం సీఈవో శ్రీనివాసరెడ్డి ప్రారంభిం చారు. మద్దతు ధర పొందాలని కోరారు. అలా గే వంగవీడు గ్రామంలో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్ర మంలో సూరంశెట్టి కిషోర్, కర్నాటి రామా రావు, నిడమానూరి వంశీ పాల్గొన్నారు.

ఎర్రమారెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

కారేపల్లి నవంబరు4(ఆంధ్రజ్యోతి): మం డల పరిధిలోని కొత్తకమలాపురం గ్రామంలో గల ఎర్రమారెమ్మతల్లి దేవాలయ వార్షికోత్స వాన్ని సోమవారం నిర్వహించారు. ఆలయం లో హోమం నిర్వహించారు. ఆలయ అర్చ కులు పెమ్మరాజు అచ్యుత రామారావుశర్మ, నాగసాయిశర్మ, నిఖిల్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు.

చేప పిల్లల పంపిణీ

చింతకాని, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నేరడ గ్రామంలో సోమ వారం ఉచిత చేపపిల్లల పంపిణీ నిర్వహిం చారు. గ్రామంలోని మూడు చెరువుల్లో మత్స్యశాఖ సొసైటీ ఆధ్వర్యంలో చేపపిల్ల లను విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు, పులిపాటి వీరభద్రం, పులిపాటి బాబు, మట్టా రవి, మట్టా మల్లయ్య, పులిపాటి శేషగిరి, శ్రీను తదితరలు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీకమాస పూజలు



ఎర్రుపాలెంలో సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

ఎర్రుపాలెం/వైరా/కారేపల్లి, నవంబరు4(ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దీపోత్సవములు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. శివనామస్మర ణతో ఆలయాలు మారుమోగ్రాయి.

దుర్గామల్లేశ్వరి ఆలయానికి స్థలం అందజేత

పెనుబల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వీఎంబంజర్‌లోని ఎన్నెస్పీ కాల్వ వద్ద ఉన్న శ్రీదుర్గామల్లేశ్వరి దేవాలయానికి వీఎంబంజర్‌కు చెందిన యారం వెంకటేశ్వరరావు, జయశ్రీ దంపతులు స్థలాన్ని విరాళంగా అందజేశారు. సో మ వారం దేవాలయ ఆవరణలో తాళ్లపెంట రెవెన్యూ పరిధిలో ఉన్న నాలుగు కుంటల స్థలాన్ని విరాళంగా అందజేస్తూ అందుకు సంబం ధించిన పత్రాలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో గోదా శ్రీనివాసరావు, పర్వతం రామకృష్ణ, కంపాటి శ్రీను, యలమంచి రామచంద్రయ్య, యారం వెంక టేశ్వరరావు, వంగా చంద్రశేఖర్, బాణోతు కృష్ణ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ పూర్ణయ్యకు పరామర్శ

చింతకాని, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరి ధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య ఇటీవల అనారోగ్యా నికి గురై చికిత్స తీసుకుండటంతో ఆయనను సోమ వారం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పరామ ర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కన్నె బోయిన గోపి, మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.